## క్లుప్తంగా

### పక్కాగా ప్రీ స్కూళ్ల నిర్వాహణ



మాట్లాడుతున్న సీడీపీఓ కామాక్షి

సారవకోట: అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రీ స్కూళ్ల నిర్వాహణ పక్కాగా చేపట్టాలని సారవకోట ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి హెచ్.కె.కామాక్షి కార్యకర్తలకు సూచించారు. స్థానిక ప్రాజెక్టు కార్యాలయ ఆవరణలో సారవకోట, పాతపట్నం, మెళియాపుట్టి మండలాల్లో గల అంగన్‌వాడీ కార్యకర్తలతో గురువారం సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న పౌష్టికాహారం లబ్ధిదారులకు సకాలంలో పంపిణీ చేయాలన్నారు. గుడ్లు, పాలు నాణ్యతగా లేకపోతే వాటిని తీసుకోవద్దన్నారు. కేంద్రాల నిర్వాహణ కోసం కేటాయించిన యాప్‌లను ప్రతీరోజు వినియోగించాలన్నారు. సూపర్‌వైజర్లు సీతారత్నం, పద్మావతి, అమరావతి తదితరులు పాల్గొన్నారు.

### గురండిలో ఫ్యామిలీ డాక్టర్



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యాధికారి తేజశ్రీ

కొత్తూరు: మండలంలోని గురండి గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని సర్పంచ్ సింహాద్రి నాయుడు గురువారం ప్రారంభించారు. 70 మందికి వైద్యాధికారి ఎస్.తేజశ్రీ వైద్య పరీక్షలు నిర్వహించారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారి ఇళ్లకు వెళ్లి వైద్య పరీక్షలు చేసి, అవసరమైనవారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

### వైఎస్సార్ బీమా తక్షణ సాయం అందజేత



బీమా మొత్తం అందజేస్తున్న వైస్ ఎంపీపీ శివానందమూర్తి

సరుబుజ్జిలి: మండలంలోని సింధువాడ గ్రామానికి చెందిన కెల్లి ఈశ్వరరావు ఇటీవల మృతి చెందాడు. మృతుని భార్య రాజేశ్వరికి వైఎస్సార్ బీమా తక్షణ సహాయం కింద రూ.10 వేలను వైస్ ఎంపీపీ జి.వి.శివానందమూర్తి గురువారం అందజేశారు. సచివాలయం సిబ్బంది, వలంటీర్లు ఉన్నారు.

### జనావాసాల్లోకి చుక్కల జింక



జింకకు వైద్య సేవలు చేయిస్తున్న రేంజర్ రాజశేఖర్

పాతపట్నం: మండల కేంద్రంలోని ఆల్ ఆంధ్ర రోడ్డు గల కేజీబీవీ పాఠశాల వద్దకు గురువారం ఉదయం కుక్కలు తరమడంతో చుక్కల జింక చేరుకుంది. స్థానిక యువకులు కుక్కలను తరిమి, జింకను పట్టుకుని ఫారెస్టు అధికారులకు అప్పగించారు. ఫారెస్టు సిబ్బంది వచ్చి అంతరాబ ఫారెస్ట్ కార్యాలయానికి తీసుకువెళ్లారు. జింకకు వైద్యం అందించి, ఫారెస్ట్ రేంజర్ రాజశేఖర్ ఆదేశాల మేరకు అడవీలోకి విడిచిపెట్టామని ఎఫ్‌బీఓ యశస్వీ తెలిపారు.

### పారిశుద్ధ్య కార్మికులకు న్యాయం చేయాలి




ఆస్పత్రి వద్ద ఆందోళన చేస్తున్న కార్మికులు

పాతపట్నం: ప్రభుత్వ ఆస్పత్రుల్లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు న్యాయం చేయాలని ఇఫ్టూ రాష్ట్ర కమిటీ సభ్యుడు డి.గణేష్ డిమాండ్ చేశారు. స్థానిక సీహెచ్‌సీ వద్ద ఇఫ్టూ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులు నిరసన తెలిపారు. గణేష్ మాట్లాడుతూ కనీస వేతనం రూ.16 వేలు, పీఎఫ్, ఈఎస్ఐ వంటి సదుపాయాలు కల్పించాలని కోరారు. ప్రతినెలా సక్రమంగా వేతనాలు అందించాలన్నారు. మంగమ్మ, రెయ్యమ్మ, చంద్రకుమారి, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### చెట్ల నీడకు చేరుతున్న మూగజీవాలు



చెట్టు నీడలో సేదతీరున్న మూగజీవాలు

ఎల్.ఎన్.పేట: గత కొద్దిరోజులుగా ఎండలు మండిపోతున్నాయి. రెండు, మూడు రోజులుగా సాయంత్రం, రాత్రి సమయాల్లో వర్షం కురుస్తున్నప్పటికీ పగటి ఉష్ణోగ్రతలు వేడిగా ఉంటున్నాయి. ఎండ తీవ్రతకు తోడుగా వేడి గాలులు వీస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో మేతకు వెళ్లిన మూగజీవాలు చెట్లు నీడకు పరుగులు తీస్తున్నాయి.

# సీఎం జగన్‌తోనే అభివృద్ధి సాధ్యం



జలుమూరు: హుస్సేనుపురంలో సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

- ఎమ్మెల్యేలు ధర్మాన కృష్ణదాస్, రెడ్డి శాంతి
- గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విశేష స్పందన

జలుమూరు: ఒకవైపు అభివృద్ధి, మరోవైపు ప్రతీ ఇంటికి సంక్షేమ పథకాలు అందజేస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. హుస్సేనుపురం, బావాజీపేట, తమ్మయ్యపేట, తమ్మయ్యపేట కాలనీల్లో సర్పంచ్ బలగ లక్ష్మి, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకుడు అర్జున్‌రావు ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. వైఎస్సార్‌సీపీ సీఈసీ మెంబర్ ధర్మాన పద్మప్రియ, ఎంపీపీ వాన గోపి, వైస్ ఎంపీపీలు తంగి మురళీకృష్ణ, డోల నాగరత్నం, అల్లాడ, చల్లవానిపేట సొసైటీ అధ్యక్షులు ఎం.శ్యామలరావు, రాజప్పల నాయుడు, సచివాలయ కన్వీనర్ ధర్మాన జగన్, పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు సీతారాం, మండల సలహాదారుడు పైడి విఠలరావు, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు బుక్కా లక్ష్మణరావు, దామ మన్మథరావు, జుత్తు నేతాజి, కరవంజ కూర్మారావు, పంగ వసంత కుమార్, మూకల్ల సత్యం, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాసంక్షేమమే సీఎం జగన్ లక్ష్యం**

మెళియాపుట్టి: ప్రజాసంక్షేమమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మండలంలోని మర్రిపాడు-సి గ్రామ సచివాలయం పరిధిలోని మర్రిపాడు-సి, బంజీరు, సవర మర్రిపాడు గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. కులం, మతం, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగనన్న అని అన్నారు. సవరమర్రిపాడులో ఎమ్మెల్యేకు గిరిజనలు ఘన స్వాగతం పలికారు. గిరిజనులకు ఈ ప్రభుత్వం అందించిన పోడు పట్టాలు, సంక్షేమ పథకాల లబ్ధిని ఎమ్మెల్యే వివరించారు. గ్రామంలో తాగునీరు, వైద్య సదుపాయాల గూర్చి అడిగి తెలుసుకున్నారు. జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. జెడ్పీటీసీ సభ్యుడు గూడ ఎండయ్య, వైఎస్సార్‌సీపీ మండల నాయకుడు బైపోతు ఉదయ్ కుమార్, మండల కన్వీనర్ పల్లి యోగి, ఉప కన్వీనర్ కరణం శశి భూషణ రావు, పీఏసీఎస్ అధ్యక్షుడు ఉర్లాన బాలరాజు, ఎంపీటీసీ కాత్యాయని, పార్టీ నాయకులు పి.జయమునిరావు, తాళాభత్తుల ప్రసాదరావు, ఎంపీడీఓ చంద్రకుమారి, తహసీల్దార్ సరోజిని, ఏఓ ధానకర్ణుడు, ఏఈ శ్రీనివాసరావు, ఏపీఓ రవికుమార్, ఏపీఎం లలిత కుమారి, సచివాలయ సిబ్బంది, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



మెళియాపుట్టి: మర్రిపాడు-సిలో వృద్ధుడికి అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

## 160 చోట్ల పోటీచేసే ధైర్యం టీడీపీకి ఉందా?

- వైఎస్సార్‌సీపీ ప్రచార విభాగం జోనల్ ఇన్‌చార్జి చింతాడ రవికుమార్



మాట్లాడుతున్న చింతాడ రవికుమార్

ఆమదాలవలస: రానున్న ఎన్నికల్లో 160 నియోజకవర్గాల్లో టీడీపీ అభ్యర్థులనే పోటీలో పెడతామని చెప్పే ధైర్యం ఆ పార్టీ జిల్లా నాయకులకు ఉందా అని వైఎస్సార్‌సీపీ ప్రచార విభాగం జోనల్ ఇన్‌చార్జి చింతాడ రవికుమార్ ప్రశ్నించారు. ఆమదాలవలస పట్టణంలోని జగనన్న ప్రజా సేవా కార్యాలయంలో గురువారం విలేకరులతో మాట్లాడారు. శ్రీకాకుళం జిల్లాలో ఈ నెల 17న నిర్వహించిన మినీ మహానాడులో టీడీపీ నాయకులు 2024 ఎన్నికల్లో ఆ పార్టీకి 160 స్థానాలు వస్తాయంటూ ఉత్తరకుమార ప్రగల్భాలు పలుకుతున్నారని, అసలు 160 స్థానాల్లో గెలుపు సంగతి పక్కన పెడితే పోటీ చేసే అభ్యర్థులు ఉన్నారా అని ప్రశ్నించారు. జనసేన పార్టీతో కలిసి పోటీచేస్తామని ఇప్పటినుంచే బాహాటంగా చెబుతున్న టీడీపీ నాయకులు.. రేపు జనసేనతో ఒప్పందంలో భాగంగా ఎన్ని స్థానాలు వదులుకోవాలో తెలియని అయోమయ పరిస్థితిలో ఉన్నారని, బయటకు మాత్రం మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారన్నారు. ఇలా అర్థంలేని, పొంతనలేని పేలాపనలు చేస్తున్న టీడీపీ నాయకులకు 2024 ఎన్నికల్లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారు. సీఎం జగనన్న ప్రవేశ పెట్టిన సంక్షేమ ఫలాలే వైఎస్సార్‌సీపీకి శ్రీరామ రక్ష అన్నారు. పార్టీ నాయకులు కొప్పల ఈశ్వరరావు, ముద్దాడ ఈశ్వరరావు, దానేటి రామమోహన్‌రావు, చింతాడ రాఘవేంద్రరావు పాల్గొన్నారు.

### నాడు-నేడు పనులు పూర్తిచేయాలి

నరసన్నపేట: మండలంలోని 38 ప్రభుత్వ పాఠశాలల్లో రూ. 16 కోట్లతో నాడు-నేడు రెండో విడత పనులు జరుగుతున్నాయని, వీటిని మే ఖరుకల్లా పూర్తిచేయాలని ఏఈ చంద్రమౌళి, ఎంఈఓ శాంతారావు సూచించారు. స్థానిక భవిత భవనం వద్ద హెచ్‌ఎంలు, సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో గురువారం సమీక్ష నిర్వహించారు. పనుల పురోగతిపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించారన్నారు. నాడు-నేడు పనులు పూర్తయిన పాఠశాలల వివరాలను అప్‌లోడ్ చేయాలన్నారు. పనులు జాప్యం జరిగితే సంబంధిత హెచ్‌ఎంలకు మెమోలు జారీ చేస్తామన్నారు. ఇప్పటివరకు పూర్తిచేసిన పనులకు డబ్బులు చెల్లించడం జరిగిందన్నారు.

## సందడిగా వేసవి శిక్షణ శిబిరాలు



విద్యార్థులతో ముచ్చటిస్తున్న జిల్లా కార్యదర్శి శంకరావు

నరసన్నపేట: జిల్లా వ్యాప్తంగా శాఖా గ్రంథాలయాల్లో వేసవి శిక్షణ శిబిరాలు సందడిగా జరుగుతున్నాయని, వేలాది మంది విద్యార్థులు పాల్గొంటున్నారని గ్రంథాలయ సంస్థ ఇన్‌చార్జి జిల్లా కార్యదర్శి శంకరావు తెలిపారు. నరసన్నపేట శాఖా గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరాన్ని గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నిచోట్ల విద్యార్థులు వస్తున్నారని, ఆటపాటలతో శాఖా గ్రంథాలయాలు సందడిగా ఉన్నాయన్నారు. ఈ నెలఖరు వరకు ఇదేవరవడి కొనసాగించాలని లైబ్రేరియన్లకు సూచించారు. అనంతరం రికార్డులను పరిశీలించి పని తీరును అభినందించారు. విద్యార్థులకు పలు సూచనలు చేశారు. లైబ్రేరియన్ చాయరతన్ పాల్గొన్నారు.

## ప్రమాదకరమైన మలుపు



పొన్నాంపేట సమీపంలో ప్రమాదకరమైన మలుపు

సరుబుజ్జిలి: ఆమదాలవలస నుంచి పురుషోత్తపురం వరకు గల ఆర్‌అండ్‌బీ రహదారిలో పొన్నాంపేట వద్ద రెండు ప్రమాదకరమైన మలుపులున్నాయి. హెచ్చరిక బోర్డులు లేకపోవడంతో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఒకేసారి మలుపు ఉండడం వల్ల ఎదురుగా వచ్చే వాహనాలు పూర్తిగా కనిపించడంలేదు.

స్పీడ్ బ్రేకర్లు లేక పోవడం వల్ల ప్రమాదాలు చోటు చేసుకొంటున్నాయి. రాత్రి వేళల్లో ఇబ్బందులు ఎదురువుతున్నాయని ప్రయాణికులు తెలిపారు. హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

## పుస్తకాల పంపిణీ



సారవకోట: పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎంఈఓ

సారవకోట: విద్యార్థులు సమ్మర్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ ఎం.వి.రమణ సూచించారు. మండలంలోని కుమ్మరిగుంట ప్రాథమిక పాఠశాలలో టీఏఆర్‌ఎల్ కార్యక్రమంలో భాగంగా గురువారం పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి సెలవుల్లో పిల్లలకు ఆడుతుపాడుతూ చదువు నేర్చుకునే విధంగా పుస్తకాలు తయారు చేయడం జరిగిందని, వీటిని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రతీఒక్క విద్యార్థికి అందజేయాలన్నారు.

కొత్తూరు: వేసవి సెలవుల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఇళ్ల వద్ద సరదాగా రాయడం, చదవడంతోపాటు పలు రకాల అంశాలతో రూపొందించిన పుస్తకాలను ప్రభుత్వ పాఠశాలలకు సర్వశిక్ష అభియాన్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ పుస్తకాలను కొత్తూరు ఎంపీపీ పాఠశాల-2 హెచ్‌ఎం డి.గణపతి పాఠశాలకు చెందిన విద్యార్థుల ఇళ్లకు గురువారం వెళ్లి అందజేశారు. హెచ్‌ఎం మాట్లాడుతూ విద్యార్థులు చదువుపై మరింత శ్రద్ధ చూపించేందుకు ఈ పుస్తకాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ప్రథమ ఫౌండేషన్ రూపొందిచిన టీచింగ్ ఎట్ ది రైట్ లెవిల్ (టీఏఆర్‌ఎల్ ) కార్యక్రమాన్ని సమ్మర్ క్యాంప్- 2023 పేరుతో ప్రభుత్వం నిర్వహిస్తుందని హెచ్‌ఎం తెలిపారు.

## జగనన్నకు చెబుదాంపై అవగాహన కల్పించాలి



మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారి రామారావు

ఎల్.ఎన్.పేట: జగనన్నకు చెబుదాం కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించాలని మండల ప్రత్యేకాధికారి కె.రామారావు అన్నారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో గురువారం మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సచివాలయ ఉద్యోగులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజాసమస్యలు పరిష్కారం కోసం బాధితులు నేరుగా సీఎంకు ఫిర్యాదు చేస్తున్నందున ఉద్యోగులు బాధ్యతగా పనిచేయాలన్నారు. సమస్యల పరిష్కారం కోసం మన వద్దకు వచ్చిన వారితో మాట్లాడి వారి సమస్యను తెలుసుకుని నిర్ణీత సమయంలోనే పరిష్కరించాలన్నారు. ఖరీఫ్ సీజన్ సమీపిస్తున్నందున విత్తనాలు, ఎరువులు కొరత రాకుండా వ్యవసాయశాఖ సిబ్బంది ప్రణాళిక ప్రకారం రైతులకు సరఫరా చేయాలని సూచించారు. జూన్ నుంచి వర్షాకాలం ప్రారంభం అవుతున్నందున పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వర్షాకాలంలో ప్రబలే అనేక వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించేలా ప్రత్యేక వైద్య శిబిరాలను నిర్వహించాలని వైద్య సిబ్బందికి ఆదేశించారు. తహసీల్దార్ బి.ఎస్.ఎస్.సత్యనారాయణ, ఎంపీడీఓ ఆర్.కాశీప్రసాద్, ఏఓ పైడి లతశ్రీ, పశువైద్యాధికారి జి.కవిత, ఈఓపీఆర్డీ జి.శ్యామలాదేవి, ఎంఈఓ ఎన్.శ్రీనివాస్, ఏపీఓ వి.శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ పోస్టులకు నోటిఫికేషన్

సారవకోట: సారవకోట ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని సారవకోట, పాతపట్నం, మెళియాపుట్టి మండలాలలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు సీడీపీఓ హెచ్.కె.కామాక్షి గువారం తెలిపారు. సారవకోట మండలంలోని గొర్రిబంద, గోవర్ధనపురం, కుమ్మరిగుంట, తొగిరి అంగన్‌వాడీ ఆయా పోస్టులు ఓసీ కేటగిరికి కేటాయించామన్నారు. గోపినాథపురం, బుడ్డయ్యపేట మినీ అంగన్‌వాడీ కార్యకర్తల పోస్టులు ఓసీకి కేటాయించినట్లు తెలిపారు. పాతపట్నం మండలంలోని కొత్తూరు మినీ కార్యకర్త పోస్టు ఓసీకి, మెళియాపుట్టి మండలంలోని ముక్తాపురం, జాడుపల్లి 1, చాపర-2 ఆయా పోస్టులు కూడా ఓసీకి కేటాయించినట్లు పేర్కొన్నారు. అర్హులైన వారు ఈ నెల 25లోగా సారవకోట ప్రాజెక్టు కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

సరుబుజ్జిలి: ఆమదాలవలస ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ పోస్టులకు ఈ నెల 25లోగా దరఖాస్తులు చేసుకోవాలని పీఓ బాలామణి గురువారం ప్రకటనలో వెల్లడించారు. మండలంలోని తురకపేట, విజయరాంపురం గ్రామాల్లో అంగన్‌వాడీ హెల్పర్, నక్కలపేటలో అంగన్‌వాడీ కార్యకర్త పోస్టులకు అర్హత కలిగినవారు దరఖాస్తులు చేసుకోవాలన్నారు.

కొత్తూరు: మండలంలోని కుద్దిగాం అంగన్‌వాడీ కేంద్రంలో ఖాళీగా ఉన్న హెల్పర్ పోస్టు భర్తీ కోసం అర్హత అభ్యర్థులు ఈ నెల 18 నుంచి 25వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా దరఖాస్తు చేసుకోవాలని స్థానిక సీడీపీఓ తులాల విమలారాణి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓసీ అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## రెండు బ్రిడ్జిల నిర్మాణానికి ప్రతిపాదనలు



ఈఈకి ప్రతిపాదనలు అందజేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

పాతపట్నం: పాతపట్నం నియోజకవర్గం పరిధిలోని హిరమండలం, కొత్తూరు మండలాల్లో రెండు బ్రిడ్జిల నిర్మాణానికి ప్రతిపాదనలను జిల్లా కలెక్టర్, వంశధార ఇంజినీరింగ్ అధికారులకు గరువారం ఎమ్మెల్యే రెడ్డి శాంతి ప్రతిపాదనలు పంపించారు. కొత్తూరు మండలం గూనభద్ర రిజర్వాయర్‌పై భాగాన ఉన్న సుమారు 300 ఎకరాల మిగులు భూములకు రోడ్డు సౌకర్యం లేకపోవడంతో రైతులు వ్యవసాయ పనులు చేయడానికి, పంటలు తీసుకు రావడానికి సుమారు 13 కిలో మీటర్లు ప్రయాణించాల్సి వస్తుందన్నారు. పారాపురం వద్ద వరద కాలువపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని వంశధార ఇంజినీరింగ్ ఈఈకి పాతపట్నంలోని తన క్యాంప్ ఆఫీస్‌లో ఎమ్మెల్యే ప్రతిపాదనలు అందించాంచారు. హిరమండలం మండలంలోని కిట్టాలపాడు వద్ద వంశధార వరద కాలువపై గతంలో నిర్మించిన బ్రిడ్జి శిథిలావస్థకు చేరుకోవడంతో కొత్తది నిర్మాణం చేపట్టాలని జిల్లా కలెక్టర్‌కు ప్రతిపాదనలు పంపించారు. ఈ బ్రిడ్జి నిర్మాణం చేస్తే కిట్టాలపాడు, పూనిపేట, అంతకాపల్లి, ఇప్పగూడ, సీదితోపాటు పలు గ్రామాల ప్రజలకు ఉపయోగపడుతుందన్నారు.

## ఈదురుగాలుల బీభత్సం



పోలాకి: బెలమర జంక్షన్‌లో ఈదురుగాలులకు ఎగిరిపోయిన వైన్‌షాపు పైకప్పు

ఈదురుగాలుల బీభత్సానికి పాతపట్నం, నరసన్నపేట నియోజకవర్గాల్లో చెట్లు, విద్యుత్ స్తంభాలు కూలిపోయాయి. బుధవారం అర్ధ రాత్రి సమయంలో ఒక్కసారిగా బలమైన గాలులు వీచాయి. గురువారం సాయంత్రం కూడా పాతపట్నం, కొత్తూరు, ఎల్.ఎన్.పేట మండలాల్లో బలమైన గాలులతోపాటు వర్షం జల్లులు కురిశాయి. దుకాణాలకు సంబంధించిన బోర్డులు, తేలికపాటి వస్తువులు చెల్లాచెదురుగా పడిపోయాయి. మామిడి కాయలు నేలరాలాయి. నరసన్నపేట మండలంలో అరటి, చెరుకు పంటలకు నష్టం వాటిల్లింది. పాతపట్నం నీటమణిదుర్గ ఉత్సవాలకు సంబంధించి ఏర్పాటుచేసిన విద్యుత్ గేట్లు పడిపోయాయి. ఆలయం నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు ఏర్పాటుచేసిన విద్యుత్ దీపాలంకరణ గేట్లు, ఫ్లెక్సీలు నేలకొరగడంతో నిర్వాహకులకు నష్టం కలిగింది. – సాక్షి నెట్‌వర్క్



పాతపట్నం: మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై నేలకొరిగిన గేట్



కొత్తూరు: గురండి వద్ద రైస్ మిల్లు పైకప్పులు ఎగిరిపోవడంతో బియ్యాన్ని టార్పాలిన్లతో కప్పుతున్న కార్మికులు



నరసన్నపేట: దేవాది-మాకివలస మధ్య నేలకొరిగిన అరటి పంట



నరసన్నపేట: మాకివలస వద్ద నేలమట్టమైన చెరుకు పంట

### పీఎంశ్రీ పథకానికి ఎంపిక చేయడంపై హర్షం



ప్రశాంత్ కుమార్

కొత్తూరు: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎంశ్రీ (ప్రైమ్ మినిస్టర్ స్కూల్ ఫర్ రైజింగ్ ఇండియా) పేరుతో దేశంలో అమలు చేస్తున్న ఈ పథకంలో కొత్తూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలను డీఈఓ తిరుమల చైతన్య ఎంపిక చేయడంపై కొత్తూరు మండల ప్రత్యేక ఆహ్వానితులు అంపిలి ప్రశాంత్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. కొత్తూరులో గురువారం విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అమలు చేస్తున్న నాడు-నేడు-మన బడి కార్యక్రమాన్ని కేంద్ర బృందం పరిశీలించింది. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య అంతుందని భావించిన బృందం కేంద్ర ప్రభుత్వానికి నివేదించడంతో దేశ వ్యాప్తంగా పీఎంశ్రీ పథకం అమలు చేస్తుందన్నారు. ఈ పథకం ద్వారా పాఠశాలల్లో ప్రయోగశాలలు, ఉపాధ్యాయులకు అభ్యసన సామగ్రి, డిజిటల్ గ్రంథాలయాలు, స్మార్ట్ రూమ్‌లు, దివ్యాంగులకు అవసరమైన బోధన పరికరాలతో పాటు పలు రకాల సౌఖర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. డీఈఓకు మండల ప్రజల తరపున ప్రశాంత్‌కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.